



గుంతకల్లు డివిజనల్ ఆపరేషన్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న అరుణ్ కుమార్ జైన్

పత్తికొండను వెంటాడుతున్న సమస్యలు

- పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ ప్రజలు సాగునీరు, తాగునీరు, ఉపాధి, విద్య ,వైద్యం, ప్రభుత్వ భవనాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వాలు మారినా పత్తికొండ ప్రజల కష్టాలు మారడం లేదు. పత్తికొండ ప్రాంతం ప్రజలు వ్యవసాయం పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. సకాలంలో సరైన వర్షాలు లేక పెట్టిన పెట్టుబడి రాక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు ,చెన్నై, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల సమయాలలో పత్తికొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్తున్నారు. గెలిచిన వెంటనే ప్రజలను మరిచి తమ ఆదాయమే ధ్యేయంగా పని చేస్తున్నారనే విమర్శ ఉంది.

కలుషిత నీరే గతి: పత్తికొండ పట్టణానికి పందికోన రిజర్వాయర్ నుండి ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. పత్తికొండలో సుమారు 60 వేల జనాభా ఉంది. వైసిపి ప్రభుత్వంలో పందికోన రిజర్వాయర్ దగ్గర మూడు కోట్ల వ్యయంతో మినరల్ ప్లాంట్లు భూమి పూజ చేశారు. పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. కలుషిత నీరు, మురుగునీరు సరఫరా కావడంతో తాగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని అట్టికల గుండు నలకదొడ్డి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.

అందని ద్రాక్షలా వైద్య సేవలు : పత్తికొండ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50 పడకల ఆస్పత్రిని ప్రారంభించారు. పత్తికొండకు తుగ్గలి,మద్దికేర, దేవనకొండ మండలాల నుండి ప్రతి రోజు రోగులు అధిక సంఖ్యలో ఆస్పత్రికి వస్తుంటారు. గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలు, వృద్ధులకు సరైన సేవలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రూ.కోట్లు వెచ్చించి ప్రజా ఆరోగ్యం పేరుతో ఖర్చు చేస్తున్నా ఇక్కడికి వచ్చే ప్రజలకు అందని ద్రాక్షగా మారింది.

బిసి విద్యార్థులకు వసతి భవనాలు లేవు: పత్తికొండ ప్రాంతాలలో బిసి సామాజిక వర్గం అధికం. బాలిక, బాలుర వసతి గృహాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సాంఘిక సంక్షేమ బాలురకు రెండు వసతి గహాలు , బాలికల వసతి గృహాలు శిథిలావస్థకు చేరాయి. వర్షాకాలంలో వసతి గృహాలలో పెచ్చులూడి, కుప్పకూలుతుందని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. బిసి అతిథి గృహాలు ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘ నాయకులు పలుమార్లు ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తున్న అప్పటి ఎమ్మెల్యే శ్రీదేవి (ఫైల్)

టమోటా జ్యూస్‌ఫ్యాక్టరీ ఆగినట్లేనా: పత్తికొండ , తుగ్గలి, మద్దికేర దేవనకొండ ఆస్పరి మండలాల్లోని టమోటా పంటను రైతులు ప్రతి ఏటా అధికంగా సాగు చేస్తారు. టమోటాకు సరైన ధరలు లేక అనేకమంది రైతులు పొలాల్లోనే వదిలేసిన సందర్భాలు ఉన్నాయి. పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని పత్తికొండ ప్రజల కల. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పత్తికొండ మండలం సర్వేనెంబర్ 286 లోని మూడెకరాలలో ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ రైతు ఉత్పత్తి సహకార సొసైటీ ఆధ్వర్యంలో తిరుమల కన్‌స్ట్రక్షన్స్ కంపెనీతో రూ.12 కోట్ల వ్యయంతో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. పనులు అర్ధాంతరంగా నిలిచాయి.

వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య: పత్తికొండ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావడంతో ప్రభుత్వ కార్యకలాపాల కోసం నిత్యం ప్రజలు పత్తికొండకు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రధాన రోడ్డు ఇరుకు రోడ్డు కావడంతో ట్రాఫిక్‌తో ప్రజలకు, పోలీసులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు.

శిథిలావ్యవస్థలో ప్రభుత్వ భవనాలు: బ్రిటిష్ కాలంలో నిర్మించిన పత్తికొండ తహశీల్దార్ , అగ్రికల్చర్, కోర్టు, ట్రెజరీ, సబ్ రిజిస్టర్, ఎంపిడిఒ మరిన్ని ప్రభుత్వ కార్యాలయం శిథిలా వ్యవస్థకు చేరాయి. పత్తికొండ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ఆర్‌డిఒ కార్యాలయం లేకపోవడంతో కొత్త తహశీల్దార్ కార్యాలయంలోని ఆర్‌డిఒ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. పోలీస్ క్వార్టర్స్‌లోని ఓ పాత భవనంలోని డిఎస్‌పి కార్యాలయం ప్రారంభించి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

సాగునీరు అందక భూములు బీడు: పందికోన రిజర్వాయర్ నుంచి కుడి, ఎడమ కాలువలను ఏర్పాటు చేశారు. ఎడమ కాలువ ద్వారా దూదేకొండ, కనకదిన్నె, కోతిరాల, జూటూరు, అగ్రహారం తదితర గ్రామాల మీద పిల్ల కాలువలు ద్వారా పదివేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. పత్తికొండ ప్రాంతం మీద హంద్రీనీవా ప్రధాన కాలువ ప్రవహిస్తుంది. సరైన వర్షాలు లేక పంటలు పండక, కొన్ని వేల ఎకరాల భూములు బీడు భూములుగా మారుతున్నాయి. హంద్రీనీవా ద్వారా పిల్ల కాల్వలు ఏర్పాటు చేసి పంట పొలాలకు సాగునీరు అందించవచ్చు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంతో రైతులు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు.

వలసలు బాట: పత్తికొండ మండలంలోని చందోలి, చక్రాల, జూటూరు, నలకదొడ్డి, అట్టికల గుండు, తదితర గ్రామాలలో కుటుంబాలు ఉపాధి కోసం సెప్టెంబర్ మాసం నుండి పిల్లాపాపలతో వలసబాటపడతారు. పొట్టకూటికోసం బెంగళూరు, హైదరాబాద్, కర్ణాటక, తమిళనాడు మహానగరాలకు వెళ్తారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ప్రమాదాలకు గురై కుటుంబాలు అనేకంగా ఉన్నాయి.

విద్యార్థులు విద్యకు దూరం: పాలిటెక్నిక్ ,ఐటిఐ కళాశాల లేక అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు టెక్నికల్ కోర్సులు లేకపోవడంతో చదువు మధ్యలోనే విద్యకు దూరమవుతున్నారు.



ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

పనులు త్వరగా పూర్తి చేయండి

- దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్
-గుంతకల్లు , డోన్, కర్నూలు సిటీ సెక్షన్లలో తనిఖీ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. శుక్రవారం ఆయన గుంతకల్లు–ధోన్, కర్నూలు సిటీ సెక్షన్‌లను తనిఖీ చేశారు. ఆయనతో పాటు ఈ తనిఖీలో గుంతకల్లు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.విజయ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో డివిజన్ పనితీరుపై జనరల్ మేనేజర్ సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమీక్షానంతరం ఆయన గుంతకల్లులో నూతనంగా నిర్మించిన డివిజనల్ ఆపరేషన్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ భవనం అత్యంత ఆధునికతో, పర్యావరణహితంగా నిర్మించారు. ఇందులో ఈ రైలు కార్యకలాపాలను సజావుగా నిర్వహహించడానికి 24/7 పర్యవేక్షించడానికి వీలు ఉంటుందన్నారు. గుంతకల్లు నుండి డోన్ సెక్షన్ వరకు రియర్ విండో తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీలో ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు. తరువాత ఆయన డోన్ రైల్వే స్టేషన్‌ను క్షుణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టేషన్లో అందుబాటులో ఉన్న ప్రయాణికుల సౌకర్యాలను, స్టేషన్ పరిసర ప్రాంగణాన్ని, స్టేషన్ మాస్టర్ కార్యాలయం, వెయిటింగ్ హాల్, సర్క్యులేటింగ్ ఏరియాను పరిశీలించారు. అనంతరం డోన్ – కర్నూల్ సెక్షన్‌లో రియర్ విండో తనిఖీని చేపట్టారు. ఆయన వెంట హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ ఉన్నారు. కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌ను పరిశీలించి అక్కడవున్న ప్రయాణీకుల సౌకర్యాలకు సంబందించిన వివరాలపై సమీక్షించి స్టేషన్ మాస్టర్ కార్యాలయం, సర్క్యులేటింగ్ ఏరియాను కూడా ఆయన పరిశీలించారు.

రాయలసీమ అభివృద్ధికి బాబు కృషి

- సమస్యలు ప్రధానికి వివరించి ఫలితం సాధించారు
- టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

రాయలసీమ అభివృద్ధికి, వెనుకబాటు తనాన్ని రూపు మాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్ధాకలి, ఆత్మహత్యలు, అప్పులకు నిలయంగా మారిన రాయలసీమ వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రణాళికను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి నివేధించారన్నానరు. అందుకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాయలసీమకు ముఖ్యంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్‌ను గుర్తించి నిధులను కేటాయించనున్నట్లు తెలిపారు. అందుకు పి తిక్కారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబుకు ఉన్న పాలనా అనుభవంతో కర్నూలు జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించారని, గతంలో కూడా తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లాకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, వాటిలో విత్తనశుద్ధి, సోలార్ హబ్, ఏయిర్‌పోర్ట్, ఉర్దు విశ్వవిద్యాలయం లాంటివి అమలుకు నోచుకున్నాయన్నారు. అప్పట్లోనే ఓర్వకల్లును పారిశ్రామిక వాడగా పరిగణించారని గుర్తు చేశారు.

రైతాంగానికి శుభసూచికం: ఇటీవల రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు పడ్డాయని, పొరుగు రాష్ట్రం కర్ణాటకలో కురిసిన వర్షాల వల్ల తుంగభద్ర నిండిందని, రాష్ట్రంలో శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని రైతాంగం సాగుకు సిద్ధమయ్యారని, ప్రభుత్వం రాతైంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందించుటకు తగిన చర్యలు తీసుకొని రైతులకు అండగా నిలబడాలని సూచించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర గొర్రెల పెంపకందార్ల సమాఖ్య అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, ఆకెపోగు వెంకటస్వామి, చంద్రశేఖర్, సత్రం రామక్రిష్ణుడు, పేరపోగు రాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

క్లాప్‌డ్రైవర్ల పెండింగ్ వేతనాలివ్వాలి

- సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్రక్లాప్ డ్రైవర్ల ఏడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు శుక్రవారం సిఐటియు నగర కమిటీ సభ్యులు దూదెకొండ కుమార్ అధ్యక్షతన ధర్నా చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి,అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, మారెళ్ళ విజయ రామాంజనేయులు మాట్లాడారు. కర్నూలు నగర పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు ఏడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో వారి కుటుంబాల గడవక చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు. కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్టఫలితమేనని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం ఇఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చెప్పి బినామీ ఏజెన్సీలతో కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు. గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్ జోక్యం చేసుకొని కొంత పెండింగ్ జీతాలు ఇచ్చి ఇప్పటినుండి జీతాల బాధ్యత నాదేనని ఒప్పుకుని పని చేయించుకుని కార్మికులను మోసం చేశారని తెలిపారు. 7 నెలలు పూర్తయినా జీతాలు ఇవ్వకుండా కార్మికులను భయపెడుతూ పని చేయించుకుంటున్నారు. తప్ప ఆ కార్మిక కుటుంబాలకు పోషణ ఎలా జరుగుతుందని మాత్రం ఆలోచన చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం కార్మికులను మోసం చేసినందుకే ఇంటికి పంపించారని, ఈ ప్రభుత్వమైనా చొరువ తీసుకొని కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి, అగ్రిమెంట్ ప్రకారం రూ.24 వేలు జీతాన్ని ఇప్పించి, ఇఎస్ఐ, పిఎఫ్, పని భద్రత కల్పించి కార్మికుల పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ధర్నా వద్దకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కె.విశ్వేశ్వర్‌రెడ్డి వచ్చి వినతిపత్రం స్వీకరించారు. ఏజెన్సీ వారితో మాట్లాడి జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్లందరూ పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు అంజిబాబు, విజయ్



భవిత కేంద్రంలో పిజియో థెరపీపై అవగాహన

ప్రజాశక్తి-సి బెళగల్

భవిత కేంద్రంలో పిజియో థెరపీపై పిజీసియన్లు రమేష్, మహేష్ కుమార్ అవగాహన కల్పించారు. శుక్రవారం ఎంఇఒలు ఆడమ్ బాషా, జ్యోతి హెచ్‌ఎంలను సమీక్షించి ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇక్కడే అంధులకు, వికలాంగులకు, అవయవ లోపం ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి భవిత కేంద్రంలో వారి పేర్లు నమోదు చేయించాలన్నారు. అలాగే ప్రభుత్వం ఉచితంగా పిజియో థెరపీ చేయించి అవసరమైతే పరికరాలు ఇస్తారన్నారు.

లారీ డ్రైవర్ల వేతనాలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

లారీ డ్రైవర్లకు జీతాల పెంపు విషయంలో లారీ యజమానుల మొండి వైఖరి విడనాడి తక్షణమే వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మిక కర్షక భవన్లో ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలో గత కొన్ని రోజులుగా లారీ డ్రైవర్లు వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్నా డ్రైవర్ల వేతనాలు పెంచకుండా లారీ ఓనర్ల మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా లారీ యజ మానులు మానవత్వంతో ఆలోచించి డ్రైవర్ల వేతనాలు పెంచాలన్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే అగ్రిమెంటులో డ్రైవర్లు గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక కుటుంబం గడవాలంటే నెలకు రూ.30 వేలు ఖర్చు అవుతుందని, లారీ యజమానులుఇప్పుడు ఇస్తున్న జీతాలు కార్మికులకు ఏ మూలకు సరిపోవడం లేదని చెప్పారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలు ప్రతి కార్మికునికి ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తలత్ పర్వీన్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు పర్వీన్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. భౌతిక శాస్త్రంలో అబ్జర్వేషన్ అండ్ కంపారిజన్స్ ఆఫ్ వేరియేషన్ ఇన్ ఇన్‌స్టాబిలిటీ ఇన్‌డిసిస్ డిఫరెంట్ రీజన్స్ ఆఫ్ ఇండియా త్రు రేడియో సౌన్ డే డేటా అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టర్ తలత్ పర్వీన్ ప్రొఫెసర్ హెచ్. అలీమ్ బాషా పర్యవేక్షణలో పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించి నందుకుగాను డాక్టరేట్ వచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సునీత, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు డాక్టర్ తలత్ పర్వీన్‌ను అభినందించారు.

తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలి

సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కేతవరం నుండి గార్గేయపురం వరకు రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం కేతవరం సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అస్తవ్యస్తంగా తయారైన రోడ్డును వేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. జి రామకృష్ణ మాట్లాడుతూ కేతవరం నుండి నిత్యం అనేకమంది విద్యార్థులు గర్భిణీలు ప్రయాణికులు జిల్లా కేంద్రానికి వెళుతుంటారన్నారు. నాలుగు కిలోమీటర్లు ఉన్న రోడ్డు దాటుకుని వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగినా అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్‌కు ఫోన్ చేస్తే వచ్చే పరిస్థితి లేదంటే రోడ్డు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గ్రామంలో ఆదిమానవులు సంచరించిన ప్రదేశం కాబట్టి విఐపిలు వస్తుంటారని, రోడ్డు బాగా లేకపోవడం చేత సందర్శించడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు. గత అనేక పోరాటాల ఫలితంగా గతంలో రోడ్డును రూ.1.60 కోట్ల వ్యయంతో వేశారని నాణ్యత లోపించడం వలన కొంతకాలానికి రోడ్డు పూర్తిగా దెబ్బతిని పోయిందన్నారు. ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి స్పందించి తక్షణమే కేతవరం నుండి గార్గేయపురం వరకు రోడ్డును నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీలకతీతంగా గ్రామస్తులని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న, శాఖ కార్యదర్శి జి.శ్రీధర్, మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, నాయకులు రంగస్వామి, వెంకటస్వామి, నాగరాజు, బుగ్గరాముడు, మధుసూదన్‌బాబు సుబ్బరాయుడు పాల్గొన్నారు. సిద్ధన్న, మద్దిలేటి, నరేష్, బలరాముడు, వెంకటేశ్వర్లు, మధుబాబు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జి.రామకృష్ణ

పాలకులు మహిళలకు రక్షణ కల్పించాలి

కెప్టెన్ లక్ష్మీసెహగల్ వర్ధంతి సభలో ఐద్వా నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని, మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అలివేలు, అధ్యక్షులు కె.అరుణ కోరారు. శుక్రవారం నగరంలోని 24వ వార్డు లక్ష్మీనగర్‌లో స్వాతంత్ర సమర యోధులు కెప్టెన్ లక్ష్మీసెహగల్ వర్ధంతి సభ ఎస్.ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు కె.అరుణ, ఎన్.అలివేలు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో చిన్నతనం నుండి పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఏర్పాటు చేసిన సైనిక దళానికి కెప్టెన్‌గా ఉన్నారన్నారు. స్వతత్ర్యం వచ్చేవరకు మొక్కవోని దీక్షతో పోరాడిన వీరవనిత అని ఎన్నోసాహసమైన పోరాటాలతో బాటు మహిళలను ఉత్తేజ పరిచి విద్యలో స్వాతంత్ర్య అనంతరం పాటు పడ్డారని నేటికి ఆమె కూతురు పేద ప్రజలకు ఉచితంగా సేవాలందిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని పేదప్రజలకు అందించటంలేదని అందించకపోగా ఉయ్యాలలో బాలికల నుండి పండు ముసలి వరకు మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతోన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి గ్రామంలో 8 ఏళ్ల బాలికను హత్యాచారం చేసి అదృశ్యం చేశారని, రూ. లక్షల పరిహారం కాదు మా బిడ్డ శవాన్ని అప్పగించండి అంటున్న ఆర్తనాదాలు చూస్తే మనమెక్కడున్నాం అని ప్రశ్నించుకోవాలన్నారు. మానవమృగాల మధ్యన ఉన్నామా, ఆ మృగాలకు శిక్షవేస్తే మరో మానవ మృగం రాకుండా చూసే శిక్షలు వేస్తేనే కొంత వరకు అరికట్టవచ్చని చెప్పారు. మనం కూడా చైతన్యం కావాలంటూ మనపిల్లల భద్రతకోసం ఉద్యమించాలన్నారు. కర్నూలు చిల్డ్రన్స్ కన్వీనర్ ఎస్.ఉమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడ పిల్లలకు మాత్రమే భయంతో కూడిన జాగ్రత్తల గురించి వివరిస్తూ జాగ్రత్తగా మెలగాలి అంటున్నారని, పిల్లలకు కూడా చిన్న నాటి నుండి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటివి చెప్పాలని, సమాజంలో మానవ మగాలను ఎదిరించే మానవత్వమున్న మనుషులుగా తయారు చేసినప్పుడే కుటుంబాలు, ప్రజలు భద్రత లోఉంటాయన్నారు. కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు వి.రాధిక, సి.మంజుల, కె.ఊర్మిళ, చిట్టి, అరుంధతి, ప్రయివేట్‌టీచర్ సాజిదా, బువనేస్వరి సరస్వతి, సుధ, మున్నీ, సుధ, సావిత్రి, మల్లికా, కల్యాణి, మాధవి, సుమలత, నాగలక్ష్మి, చిల్డ్రన్స్ క్లబ్ ఆర్‌పిలు, జి.పద్మజ, వనజ, కన్వీనర్ గీతంసా , 40 మంది మహిళలు 10 మంది బాలికలు పాల్గొన్నారు.



కెప్టెన్ లక్ష్మీసెహగల్‌కు నివాళి అర్పిస్తున్న ఐద్వా నేతలు



ఎస్‌పికి ఉద్యోగ సంఘాల అభినందన

కర్నూలు కలెక్టరేట్ : జిల్లా ఎస్‌పి బిందు మాధవ్‌ను శుక్రవారం ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎపి జెఎసి చైర్మన్ విసిహెచ్ వెంగల్ రెడ్డి, కర్నూలు నగర అధ్యక్షులు ఎంసి కాశన్న , అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసులు, కోడుమూరు తాలూకా కార్యదర్శి వలి, ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిఎన్‌జిఒస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రామ కృష్ణారెడ్డి ,బలరామ్ రెడ్డి, కెసిహెచ్ కృష్ణుడు, సాంబశివారెడ్డి, మధు, చిరంజీవి, నగర కార్యవర్గంనుంచి సుభాషిని ,వరలక్ష్మి, మునీర్ అహ్మద్ , ట్రెజరీ ఉద్యోగులు అరవింద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జిఒ నెం:77ను రద్దు చేయాలి: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెం:77ను రద్దుచేయాలని రాయలసీమ యూనివర్సిటీ ఎస్‌ఎఫ్‌ఐ కన్వీనర్ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యూనివర్సిటీలో ఎస్‌ఎఫ్‌ఐ వర్సిటీ కన్వీనింగ్ కమిటీ, సమావేశాన్ని నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నత విద్యను విద్యార్థులకు దూరం చేయాలనే అప్పటి ప్రభుత్వం జిఒ నెం:77ను తెచ్చిందన్నారు. దీంతో ఉన్నత విద్యా సర్వనాశనం అయిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటయిన ప్రభుత్వం పేద విద్యార్థుల కడుపును కొట్టే జీవో నెం:77ను రద్దు చేసి, ఆ తర్వాతనే పిజిసెట్ కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. జీవో ద్వారా ప్రయివేట్ కళాశాలల్లో విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వటం లేదని దీనిద్వారా అనేకమంది విద్యార్థులు చదువుకు దూరమవు తున్నారన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ కో–కన్వీనర్ మౌలాలి, నాయకులు సందీప్ నాయక్, రాజు, రాజేష్, శివ, గణేష్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 9 మందికి రిమాండ్

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 9 మందికి కోర్టు రిమాండ్ వినించినట్లు కర్నూలు ట్రాఫిక్ సిఐ పి.గౌతమి తెలిపారు. కర్నూలు ట్రాఫిక్ పిఎస్ సిఐ పి.గౌతమి ఆధ్వర్యంలో, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన తొమ్మిది మంది ముద్దాయిలకు, రెండు రోజుల రిమాండ్ విధించారు. రిమాండ్ ముద్దాయిలను సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ (URBAN) కర్నూలు వారి ఉత్తర్వుల మేరకు జిల్లా జైలు కర్నూలులో అప్పగించామన్నారు.

జెడిపిపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గాజులదిన్నె ప్రాజెక్టు సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం టిడిపి మండల నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, గాజులదిన్నె హనుమంతు, కృష్ణమ నాయుడు, శ్రీధర్ నాయుడు, రంగస్వామి నాయుడు, నూర్ అహ్మద్, గాజులదిన్నె సంజన్న మాట్లాడారు. గత ప్రభుత్వం ఉన్న నీటి వాటాను ఏనాడూ పూర్తిగా వాడుకోకుండా అదనంగా నీరు నిల్వ చేయడం కోసం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టకపోవడం విడ్డూరమని తెలిపారు. ఒక మీటరు ఎత్తు ఆనకట్టను పెంచేందుకు రూ.60 కోట్లతో పనులు చేపట్టి అనంతరం నిర్మాణ వ్యయాన్ని సుమారు రూ.130 కోట్లకు పెంచడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మట్టి పనులు మినహా ఇంతవరకు గేట్ల ఆధునీకరణ పూర్తి చేయకపోవడం గత ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ప్రాజెక్టు పనుల్లో అవినీతిపై అసెంబ్లీలో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరిన ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మదీనా, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, గాజులదిన్నె చంద్ర పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని వివిధ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పవన్ కుమార్, మండల నాయకులు ఉసేని కోరారు. శుక్రవారం మండలంలోని చిన్నమరివీడు, కులుమాల గ్రామాల్లోని పాఠశాల నిర్మాణాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని చాలా గ్రామాల్లో పాఠశాల భవనాల నిర్మాణ పనులు సగంలోనే ఆగిపోయాయని తెలిపారు. కొత్తగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తామని చెప్పిందని, అందులో భాగంగా మండలంలో సగంలోనే ఆగిన పాఠశాల భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చాలా గ్రామాల్లో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి రవాణా సౌకర్యం సరిగా లేదని, విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా వెళ్లి చదువుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

శానిటేషన్‌పై డిప్యూటీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చిప్పగిరి

శానిటేషన్, ప్రభుత్వాస్పత్రిలోని రికార్డులను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఇఒఆర్‌డి బాలన్న ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం చిప్పగిరిలోని పరిసరాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనంలో నాణ్యత పెంచాలని వంట వారికి ఆదేశించారు. భోజన సమయంలో విద్యార్థులందరూ ఇంటి దగ్గర నుంచి తీసుకొచ్చిన వాటర్ బాటిళ్లను చూసి నివ్వెరపోయారు. అధికారులను తాగునీటి వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ వాటర్ మిషన్ పనిచేయడం లేదని ఉపాధ్యాయులు వారి దృష్టికి తెచ్చారు. వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సరి చేసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వాస్పత్రిలో ఒక రోజుకు ఒపిలు ఎన్ని వస్తున్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నిరంతరం వైద్య సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. వైద్య సిబ్బంది, సచివాలయ అధికారులు సమన్వయం చేసుకొని గ్రామాల్లో పరిసరాలపై మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ దివాస్ వేడుకలు

ప్రజాశక్తి - ఆలూరు

కార్గిల్ దివాస్ సందర్భంగా శుక్రవారం విద్యార్థులు, మాజీ సైనిక ఉద్యోగులు జాతీయ జెండాతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో కొవ్వొత్తులు వెలిగించి వీర జవాన్లకు నివాళులర్పించారు. మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు ఎస్‌బి.శివప్రసాద్, కార్యదర్శి గోపాల్, ట్రెజరర్ బసవరాజు, మహేష్, మోదీన్, ఖాజాహుస్సేన్, రామాంజనేయులు, రంగస్వామి పాల్గొన్నారు.

'వేదవతి'కి నిధులు మంజూరు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నారాయణ

ప్రజాశక్తి - ఆస్పరి



మాట్లాడుతున్న నారాయణ

ఆలూరు నియోజక వర్గంలోని వేదవతి రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కెవి.నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆస్పరిలోని సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మల్లేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రాంతంలోని అత్యంత వెనుక బడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు పనులు త్వరగా చేపట్టి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సాగు, తాగునీరు అందించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, మండల కమిటీ సభ్యులు రామాంజనేయులు, రంగస్వామి, మధుసూదన్ రెడ్డి, రవి, ఇబ్రహీం, సుందర రాజు, రామాంజనేయులు, మహేశ్వరి, ఏసోబ్ పాల్గొన్నారు.

వరద నీటితో తుంగభద్రకు జల కళ

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయం సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నది వరద నీటితో జలకళ సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కర్ణాటక రాష్ట్రంలోని హోస్పేట్ డ్యామ్ వరద నీటితో నిండిపోవడంతో దిగువకు ఇటీవల 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. వదిలిన నీరు మంత్రాలయం చేరుకునేలోపు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మళ్లీ 89,946 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని ఇన్‌ఛార్జీ, సాయంత్రం 4 గంటలకు 1,07,036 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర తెలిపారు. వరద నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తోందని భక్తులు, నదీపరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని తెలిపారు. వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర, ఎస్ఐ గోపినాథ్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. నదీతీరంలో భక్తులు ఎవరూ నదిలోకి వెళ్లకుండా పోలీసు సిబ్బందితో పాటు శ్రీమఠం సెక్యూరిటీ సిబ్బంది భద్రత ఏర్పాటు చేశారు. విఆర్‌ఒ భీమనగౌడ్, ఎస్ఐ గోపినాథ్, సిబ్బంది రాఘవేంద్ర, రామాంజనేయులు, నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు.

కోసిగి : తుంగభద్ర నదికి వరద నీరు పోటెత్తింది. తుంగభద్ర ఉధృతంగా ప్రవహిస్తోంది. తుంగభద్ర డ్యామ్ పూర్తిస్థాయిలో నిండడంతో దిగువ ప్రాంతానికి వరద నీరు విడుదల చేశారు. ప్రస్తుతం తుంగభద్ర నది వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలంలోని అగసనూరు గ్రామ సమీపంలో ఉన్న రాజోలి బండ డైవర్షన్ స్కీం (ఆర్‌డిఎస్) ఆనకట్ట వద్ద తుంగభద్ర నది వరద నీటి ప్రవాహాన్ని తహశీల్దార్ మురళీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నదీ తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విఆర్‌ఒలు బసవరాజు, బాలస్వామి పాల్గొన్నారు.

తుంగభద్ర నదీతీరంలో రైతుల కష్టాలు

కౌతాళం : తుంగభద్ర నది వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. జలాశయం నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేయడంతో మండలంలోని మేళిగనూరు గ్రామం వద్ద తుంగభద్ర వరద నీరు ప్రవేశిస్తాయి. నదీచాగి, కుంబాలనూరు, కుంభలనూరు క్యాంపు-1, 2, మురళి, గుడికంబాలి, వల్లూరు గ్రామాల నుంచి కోసిగి మండలం నుంచి మంత్రాలయం చేరుతాయి. తుంగభద్ర తీరంలో ఈ గ్రామాల పరిధిలో రైతులు వ్యవసాయం కోసం విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసుకున్నారు. వరద నీరు రావడంతో విద్యుత్ మోటార్లు నీటిలో కొట్టుకుపోతాయని రైతులు పరుగులు తీస్తున్నారు. విద్యుత్ మోటార్లను రక్షించేందుకు కష్టాలు పడుతున్నారు. వరద నీటిలో మునుగుతున్న పంపు సెట్లను వడ్డుకు చేర్చుతున్నారు. వరద నీరు రాత్రి సమయంలో పెరిగితే రైతులకు నష్టం తప్పదని నదీతర రైతులు పేర్కొంటున్నారు.



మంత్రాలయం : పరిశీలిస్తున్న అధికారులు



కోసిగి : పరిశీలిస్తున్న అధికారులు



కౌతాళం : ఇబ్బందులు పడుతున్న రైతులు

ఎల్‌ఎల్‌సి పరిశీలన

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలో ఎల్‌ఎల్‌సికి రంధ్రం పడి నీరు వృథాగా పోతుందని తెలుసుకున్న ఆర్‌డిఒ రామలక్ష్మి శుక్రవారం పరిశీలించి, త్వరగా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రోగులను పరామర్శించారు. కస్తూరిబా స్కూల్‌లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.



ఎల్‌ఎల్‌సి నుంచి నీరు విడుదల

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ఎల్‌ఎల్‌సి నుంచి సూగూరు మేజర్ డిస్ట్రిబ్యూటర్ కాలువకు ఇరిగేషన్ శాఖ అధికారులు శుక్రవారం నీటిని విడుదల చేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాగు, తాగు నీటి కోసం విడుదల చేశారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ సిబ్బంది అంజినయ్య, టిడిపి నాయకులు నరసన్న, మీసేవా ఆంజనేయులు, తలారి అంజి, డీలర్లు ఆదాము, ఇమ్మానుయేల్, ఆశీర్వాదం, బాబు పాల్గొన్నారు.

'పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి'

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. శుక్రవారం మండలంలోని నాగలాపురం గ్రామంలో కొర్ర, వేరుశనగ పంటలను వ్యవసాయ శాఖాధికారులు డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ అరుణకుమారి సందర్శించారు. వేరుశనగ, కొర్ర, పత్తి పంటల్లో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఎఒ అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రానికి 50 ఏళ్లు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్



స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్న శాస్త్రవేత్తలు

దేశంలో మొదటి కృషి విజ్ఞాన కేంద్రం పాండిచ్చేరిలో స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె యాగంటిపల్లి నుంచి కెవికె బనవాసికి వచ్చిన స్వర్ణోత్సవ జ్యోతిని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాఘవేంద్ర చౌదరి అందుకున్నారు. బనవాసి కెవికె సాధించిన కార్యక్రమాలు, కెవికె ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.రాఘవేంద్ర చౌదరి మాట్లాడారు. పాండిచ్చేరిలో తొలి కెవికెను స్థాపించారని, ప్రస్తుతం దేశంలో మొత్తం 731 కెవికెలు ఉన్నాయని తెలిపారు. ఇవి రైతులకు మరింత చేరువ కావాల్సిన అవసరముందని చెప్పారు. మట్టి నమూనా ప్రాముఖ్యత, మట్టి ఎలా సేకరించాలి, మట్టి పరీక్షల వల్ల ఉపయోగాల గురించి సాయిల్ టెస్టింగ్ ఇన్‌ఛార్జీ వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ నిరంజన్ రెడ్డి, డాక్టర్ మౌనిక, అగ్రికల్చర్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

జింకల బెడదను నివారించండి

- తహశీల్దార్‌కు ప్రజాసంఘాల నాయకుల వినతి

ప్రజాశక్తి - దేవనకొండ

జింకల బెడద నుంచి పంటలను కాపాడాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, వ్యవసాయ, రైతు సంఘ మండల నాయకులు కోటకొండ సూరి, తెర్నేకల్లు మాబాష, గాజుల శ్రీనివాసులు, దేవనకొండ యూసుఫ్ బాష, అశోక్ కోరారు. శుక్రవారం తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని కుంకనూరు, పొట్లపాడు, బెల్లందొడ్డి, అలారుదిన్నె, కొత్తపేట, పుల్లాపురం, దేవనకొండ, తెర్నేకల్ తదితర గ్రామాల్లో సంచరిస్తూ రైతుల పంట పొలాలపై దాడి చేస్తున్న జింకల బెడదను నివారించాలని కోరారు. రైతులు సాగు చేసుకున్న వేరుశనగ, పత్తి, టమోటా, మిరప తదితర పంటలపై దాడి చేస్తూ పంటలను నాశనం చేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. సంబంధిత అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నిందితులను అరెస్టు చేసి రక్షణ కల్పించండి

- ముద్దటమాగి గ్రామ దళితులు

ప్రజాశక్తి - హొళగుంద

తమపై దాడి చేసి కులం పేరుతో దూషించిన నిందితులను వెంటనే అరెస్టు చేసి తమకు రక్షణ కల్పించాలని ముద్దటమాగి గ్రామ దళితులు కోరారు. శుక్రవారం దళితులు నాగేంద్ర, వండరప్ప మాట్లాడారు. ఇటీవల మొహర్రం పండగలో గొల్ల తిమ్మారెడ్డి, గొల్ల శేఖర్‌తో పాటు మరో 12 మంది తమపై దాడి చేసి కులం పేరుతో దూషించారని తెలిపారు. మహిళలను కూడా కొట్టారని చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి వారం రోజులవుతున్నా ఇంతవరకు అరెస్టు చేయలేదన్నారు. కేసు వాపసు తీసుకోవాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. పోలీసులు కూడా నిజాలు తెలుసుకోకుండా తమపై కౌంటర్ కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

నిందితులను అరెస్టు చేయాలి

- మహిళా సమాఖ్య డివిజన్ అధ్యక్షులు శ్రీలక్ష్మి

నిందితులను అరెస్టు చేయాలని మహిళా సమాఖ్య డివిజన్ అధ్యక్షులు శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. దళితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే కౌంటర్ కేసు పెట్టించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. గ్రామంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసి దళితులకు రక్షణ కల్పించాలని కోరారు.

సిఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు : టిడిపి

ప్రజాశక్తి - చిప్పగిరి

ఆలూరు నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వివరించినట్లు టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలో చాలా వెనుకబడిన ఆలూరు నియోజవర్గంలో తీవ్ర సమస్యలు ఉన్నాయని తెలిపారు. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రతి గ్రామంలోనూ సాగు, తాగునీరు లేక, సొంత గ్రామాల్లో చేసుకోవడానికి పనులు లేక వలసలు వెళ్లే గ్రామాలు చాలా ఉన్నాయని చెప్పారు. హాలహర్వి మండలంలో వేదవతి, చిప్పగిరి మండలంలో నగరడోనా రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తవడానికి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. చిప్పగిరి మండల సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసి ఎబిసి కాలువకు సాగునీరందిస్తే పలు గ్రామాల రైతులు సంతోషిస్తారని చెప్పారు. ఆలూరు నియోజకవర్గంలో జింకలకు పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - నందవరం

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపిడిఒ కిరణ్ మోహన్ రావు, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి తెలిపారు. శుక్రవారం నందవరం బీసీ కాలనీలో మురుగు కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలం మొదలైనందున ప్రతి కాలనీ మురుగు నీటితో నిండి ఉంటాయని తెలిపారు. ప్రజలు చెత్తను ఇష్టానుసారంగా కాలువల్లో పడేయడంతో కాలువలు నిండి మురుగునీరు రోడ్లపై పారుతాయని చెప్పారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్ద ఉంచుకుంటే పంచాయితీ సిబ్బంది వచ్చి చెత్తను శుభ్రం చేస్తారన్నారు. ప్రజలు వ్యాధులు బారిన పడకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్‌తో కాలనీలను శుభ్రం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు కూడా నైతిక బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎఒ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

'12, 13న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యారంగంలోని సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 12, 13న పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా ప్లీనరీని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ కోరారు. శుక్రవారం విద్యార్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని, ప్రయివేట్, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించి పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేసిందని విమర్శించారు. దోపిడీకి వ్యతిరేకంగా, విద్యార్థుల శ్రేయస్సు కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో దోపిడీకి వ్యతరేకంగా పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. అగ్గిరాముడు, ప్రమోద్, మోహన్, ఆనంద్, సురేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 24/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G. Chandra Sekhar మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G. Chandra Sekhar, S/o. G. Nagaraju, H.No. 49-50-A-460, Srirama Nagar, Kurnool.
2) Govinda Krishna, S/o. G. Balaraju, Manager, Fatty Acid, SRAAC Ltd., Gondiparla, Kurnool.
3) G. Ravi Kumar, S/o. G. Bhaskar, Senior Chemist, SRAAC Ltd., Gondiparla, Kurnool.
4) P. Nagaraju, S/o. P. Yerranna, Dy. Manager, (Fatty Acid), SRAAC Ltd., Gondiparla, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 12,300-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 30/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

C.Ramudu మరియు 4 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1) C.Ramudu S/o H.No.50-348, Arora Nagar, B.Comp, Kurnool
2) G.Gopala Krishna Sharma, S/o G.Naga Laxmaiah, Lab - Technician, Kurnool. Medical College, Kurnool.
3) P.Devi, D/o P.Venkateswarlu, Lab Atendent, Kurnool Medical College, Kurnool.
4) B.Mallikarjuna, S/o B.Nagendrarao, Lab-Attendent, Kurnool Medical College, Kurnool.
5) C.Madhu, S/o C.Yellappa. H.No.2-49. G.Singavaram, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 3,97,654-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 25/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Chandra Sekhar మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Chandra Sekhar S/o G.Nagaraju, H.No.49-50-A-460, Srirama Nagar, Kurnool.
2) P.Ramakrishna S/o P.Chikkannaiah, Dy MGRO (O.A), Factory (Site) SRAAC.Ltd, Gondiparla, Kurnool.
3) B.Chandrasekhar, S/o B.Maddileti, Senior Chemist, SRAAC.Ltd. Gondiparla, Kurnool.
4) K.Thimmulu, S/o K.Purushotham, Dy.Manager, SRAAC.Ltd, Gondiparla, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 12,300-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 31/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

J.Viswanath మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) J.Viswanath, D.No.2-364-2, Lakshmi peta, Gonegandla, Kurnool (Dist).
2) T.Venugopal S/o T.Beesanna, Watchmen, R.W & M Sub-Division, Jalamandali R.S.Road, Kurnool.
3) S.M.D.Ghouse, S.Noor Ahmed, Jr Linemen, APSPDCL, Kurnool.
4) G.Swarooparani S/o G. Manikya Rao, Women Police Constable, IVth Town, Police Station, Kurnool ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 3,42,600-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 26/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Chandra Sekhar మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Chandra Sekhar S/o G.Nagaraju, H.No.49-50-A-460, Srirama Nagar, Kurnool.
2) P.Ramakrishna S/o P.Chikkannaiah, Senior Chemist, SRAAC.Ltd, Kurnool.
3) K.Thimmulu, S/o K.Purushotham, SR Chemist, CMS Plant, SRAAC.Ltd, Gondiparla, Kurnool.
4) Govinda Krishna, S/o G.Balaraju, Manager, SRAAC Ltd, Gondiparla, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 12,300-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 11/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

J. Pratap మరియు 4 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1) J. Pratap, S/o. J. Mohan Police Constable, P.C. No. 3232, Trafic Police Station, Kurnool.
2) G. Manyam, S/o. G. Savaranna, Police Constable, P.C. No. 1715, Wanaparthy Rural.
3) B. Sunkanna Babu, S/o. B. Gokari, Jr. Asst. Panchayat Raj (PRLIS) Jadcherla, H.No. 41/248/2/10, Teachers Colony, Saraigudem, Wanaparthy.
4) G. Bhaskar, S/o. G. Pedda Savaranna, AC Mechanic Electrical Department, SC Railways, Secunderabad.
5) K. Bharah Rao, S/o. K. Balaswamy, H.No. 19-159, Opp. Sahara Function Hall, Pebbair, Wanaparthy. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 2,20,014-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 12/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

S.K. Srinivasa Rao మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) S.K. Srinivasa Rao, S/o. S.K. Subba Rao, H.No. 81-258-4B, Kasthuri Nagar, Kallur, Kurnool.
2) K. Raghavendra Rao, S/o. K. Venkoba Rao, H.No. 81-258-4B, Kasthuri Nagar, Kallur, Kurnool.
3) S.K.y. Parimala, D/o. S.K. Srinivasa Rao, H.No. 81-258-4B, Kasthuri Nagar, Kallur, Kurnool.
4) B.S. Lakshmi Hayagreevan, S/o. B.S. Anantha Krishna Sharma, Software Engineer, Wipro Ltd., Bangalore, Plot No. 29, 2nd Line, Virat Homes, Beside Rangamayuri Green Land, Gooty Road, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 7,06,827-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 14/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

K. Nagaraju మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) K. Nagaraju, S/o. K. Kanakaiah, H.No. 46-1-18A, Maruthi Homes, Kurnool.
2) H. Saritha, W/o. T. Ramachandrudu, S.G. Teacher, M.P.P. School, Krishna Nagar, Kallur, Kurnool.
3) K. Chandra Sekhar, S/o. K. Jagan Mohan, S.G. Teacher, M.P.P. School, Nandanapalli(V), Kurnool (Dt)
4) Elisetty Ravi, S/o. E. Krishna Murthy, S.G. Teacher, M.P.P. School, C.M. Nagar, Kallur Estate, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 6,33,521-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 27/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Chandra Sekhar మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Chandra Sekhar S/o G.Nagaraju, H.No.49-50-A-460, Srirama Nagar, Kurnool.
2) Govinda Krishna, S/o G.Balaraju, Manager, Fatty Acid, SRAAC Ltd, Gondiparla, Kurnool.
3) P.Ramakrishna S/o P.Chikkannaiah, Senior Chemist, SRAAC.Ltd, Gondiparla, Kurnool.
4) G.Ravikumar, S/o G.Bhaskar, SR.Chemist, SRAAC.Ltd, Gondiparla, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 12,300-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 28/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Chandra Sekhar మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Chandra Sekhar S/o G.Nagaraju, H.No.49-50-A-460, Srirama Nagar, Kurnool.
2) Govinda Krishna, S/o G.Balaraju, Charjmen, Grade-II, SRAAC Ltd, Gondiparla, Kurnool.
3) T.Srinivasa Rao, S/o T.Venkateswara Rao, SR Engineer, Fatty Acid, SRAAC Ltd, Gondiparla, Kurnool.
4) P.Ramakrishna S/o P.Chikkannaiah, Dy Manager, SRAAC.Ltd, Gondiparla, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 12,300-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెం. 29/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Obulesu మరియు 3 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Obulesu S/o G.Muniswamy, H.No.83-35, Shareen Nagar, Kurnool.
2) P.Mahaboob Basha S/o P.Abdul Latif, Driver (Light Vehicle), Regional Training Centre, Govt General Hospital, Kurnool.
3) M.Govindu S/o M.Ayyanna, Driver Field Publicity office ministry of iffermation, Broadcosting Govt, Kurnool.
4) T.Saibaba, S/o T.Kullayappa, S.G.Teacher, M.P.P.School, Kasturi Nagar, Kallur, Kurnool. ...అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 1,48,830-00 రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 08-08-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 08-08-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

FORM NO. 14

[See Regulation 33(2)]

By Regd. A/D, Dasti failing which by Publication.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/271/2018 19-06-2024

State Bank of India
Versus
Pavan Steel Industry And Another

To

(CD 1) M/s Pavan Steel Industry Rep by its Prop: Sri B. Pavan Kumar, Sy No. 720, VC Industries Complex, L Banda Road Veldurthy, Kurnool, Kurnool District.

(CD 2) Sri B. Pavan Kumar S/o B. Prasad, Res: 49/1A, 121, JNR Nagar, Near Maddur Nagar, Kurnool District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in **OA/694/2017** an amount of Rs **10608691.04 (Rupees One Crore Six Lakh Eight Thousand Six Hundred Ninety One And Paise Four Only)** along with pendentellite and future interest @ 14.75% Simple Interest Yearly w.e.f. **22.02.2018** till realization and costs of Rs **0 (Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2.You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **07/08/2024** at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **19/06/2024**

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)